# CLCI BIBLE COLLEGE
Christianpet - NIDUBROLU

## ప్రభువు ప్రార్థన (The Lord's Prayer)

***"పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక; నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా యెడల అపరాధములను చేసినవారిని మేము క్షమించియున్న ప్రకారము మా అపరాధములను క్షమించుము. శోధనలోనికి తేక కీడు నుండి మమ్మును తప్పించుము. రాజ్యము, శక్తి, మహిమయు నిరంతరము నీవై యున్నవి. ఆమేన్."***

### సంబోధన (The Address)

***"పరలోకమందున్న మా తండ్రీ,"***

**దీని అర్థమేమి? (What does it means?)**

ఈ మాటల ద్వారా దేవుడు ఆయనే మనకు నిజమైన తండ్రి అనియు, మనము ఆయనకు నిజమైన పిల్లలమనియు నమ్మవలెనని, ప్రియులైన పిల్లలు తమ ప్రియమైన తండ్రిని అడుగునట్లు మనము ఆయనను సంతోషముతోను, పూర్ణమైన నమ్మకముతోను ప్రార్థించవలెనని ప్రేమతో మనలను ఆహ్వానించుచున్నాడు.

### మొదటి మనవి (The First Petition)

***"నీనామము పరిశుద్ధ పరచబడుగాక; "***

**దీని అర్థమేమి? (What does it means?)**

దేవుని నామము సహజముగా నిత్యము పరిశుద్ధమై యున్నది. అయినను అది మనలోకూడ పరిశుద్ధ పరచబడునట్లు ఈ మనవిలో వేడుకొనుచున్నాము.

**దేవుని నామము ఏలాగు పరిశుద్ధ పరచబడును? (How is God's name kept holy?)**

దేవుని వాక్యము ఎట్టి కల్పన లేకుండ శుద్ధముగా బోధింపబడుట వలనను, మనము దేవుని పిల్లలముగా దాని ప్రకారము పరిశుద్ధముగా ప్రవర్తించుటవలనను, ఆయన నామము పరిశుద్ధ పరచబడును. పరలోకమందున్న ప్రియమైన తండ్రీ, ఈలాగు చేయుటకు మాకు సహాయము చేయుము. ఆయనను దేవుని వాక్యము బోధింపకయు, నడచుకొనకయు నుండువాడు మన మధ్య దేవుని నామము పరిశుద్ధ పరచక దూషించువాడగుచున్నాడు. పరలోకమందున్న మా తండ్రీ ఈలాగు చేయకుండా మమ్మును కాపాడుము.

## రెండవ మనవి (The Second Petition)

***"నీ రాజ్యము వచ్చుగాక;"***

### దీని అర్ధమేమి? (What does it means?)

మనము ప్రార్ధించనప్పటికి దేవుని రాజ్యము నిశ్చయముగా దానంతట అదే వచ్చును. అయినను అది మన యొద్దకు, అనేకు యొద్దకు వచ్చునట్లు ఈ మనవిలో వేడుకొనుచున్నాము

### దేవుని రాజ్యము ఏలాగు వచ్చును? (How does the kingdom of God come?)

మన పరలోకపు తండ్రి పరిశుద్ధాత్మని నియ్యగా, ఆయన కృప వలన ఆయన పరిశుద్ధనామము మనము నమ్మునట్లును, ఇప్పుడు భూమిమీద, తరువాత నిత్యము పరలోకము నందు పరిశుద్ధ జీవితము జీవించునట్లుగా దేవుని దేవుని రాజ్యము మనకు వచ్చును.

## మూడవ మనవి (The Third Petition)

***"నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక, "***

### దీని అర్ధమేమి? (What does it means?)

దేవుని కృపగల చిత్తము నిశ్చయముగా మన ప్రార్ధన లేకయే నెరవేరును. అయినను అది మన మధ్యకూడ నెరవేరవలెనని ఈ మనవిలో వేడుకొనుచున్నాము.

### దేవుని చిత్తము ఏలాగు వచ్చును? (How does the kingdom of God come?)

దేవుని నామమును మనము పరిశుద్ధముగా నుంచుటకును, ఆయన రాజ్యము వచ్చుటకును ఆటంకపరచు సాతాను సంకల్పమును, లోకమును, పాపపు శరీరము, వీటి ప్రతి దుష్టాలోచనను దేవుడు చేధించి, ఓడించినపుడు ఆయనయందు విశ్వాసములోను, వాక్యములోను మనలను దృఢపరచి, బలపరచినపుడు దేవుని చిత్తము నెరవేరును. ఇదే ఆయన కృపగల చిత్తము.

## నాల్గవ మనవి (The Frouth Petition)

***"మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము "***

### దీని అర్ధమేమి? (What does it means?)

దేవుడు నిశ్చయముగా మన ప్రార్ధన లేకయే సకల దుర్మార్గులకు కూడా అనుదినాహారము దయచేయుచున్నాడు. అయినను, దీనిని గ్రహించులాగున ఆయన మనలను నడిపించవలెననియు, కృతజ్ఞతా స్తుతులతో మనము అనుదినాహారము పొందవలెననియు ఈ మనవిలో వేడుకొనుచున్నాము

### అనుదినాహారము అనగా నేమి? (What  is meant by daily bread?)

మన జీవమునకు కావలసినవన్నియు అనగా, అన్నపానాదులు, వస్త్రాభరణములు, ఇల్లు ఆవరణము,

పొలము, పశువులు, సొమ్ము సొత్తు, దైవభక్తిగల కుటుంబమును, మంచి పనివారు, భక్తిగల నమ్మకమైన మంచి అధికారలు, మంచి ప్రభుత్వము, మంచి వాతావరణము, శాంతి సమాధానము, ఆరోగ్యము, శిక్షణ, ఘనత, మంచి స్నేహితులు, నమ్మకమైన పొరుగువారు మొదలైనవన్నియు అనుదినాహారమనబడును.

## ఐదవ మనవి (The Fifth Petition)

***"మా యెడల అపరాధములను చేసినవారిని మేము క్షమించియున్న ప్రకారము మా అపరాధములను క్షమించుము. "***

### దీని అర్థమేమి? (What does it means?)

మనము దేవుని వేడుకొని దేనినైనను పొందుటకు పాత్రులము కాము. దానికి తగిన క్రియలు చేసినవారము కాము. మరియు మనము అనుదినము విస్తారముగా పాపము చేసి శిక్షను మాత్రమే పొందవలసియున్నాము గనుక, పరలోకమందున్న తండ్రి మన పాపములను చూచియు, వాటిని బట్టి ఈ మనవులు కొట్టివేయక, ఆయన కృప వలననే ఇదంతయు మనకు దయచేయవలయునని ఈ మనవిలో వేడుకొనుచున్నాము. అలాగుననే మనము కూడ మనకు విరోధముగా పాపము చేయువారిని పూర్ణ మనస్సుతో మన్నించి, వారికి మేలు చేయుటకు ఇష్టపడి యున్నామని ఈ మనవిలో వేడుకొనుచున్నాము.

## ఆరవ మనవి (The Sixth Petition)

***"శోధనలోనికి తేక...... "***

### దీని అర్థమేమి? (What does it means?)

దేవుడు నిశ్చయముగా ఎవరిని పాపమునకు ప్రేరేపింపడు గాని సాతాను లోకము మరియు మన పాపపు శరీరమనునవి అవిశ్వాసము నిరాశ గొప్ప దోషములకును దుర్మార్గములకును లోబరచి మోసపుచ్చుకుండునట్లును, వాటివలన మనము ప్రేరేపింపబడినప్పటికిని మనము వాటిని జయించి అంతము వరకు నిలుచునట్లు దేవుడు మనలను తప్పించి కాపాడవలెనని ఈ మనవిలో వేడుకొనుచున్నాము.

## ఏడవ మనవి (The Seventh Petition)

***"కీడు నుండి మమ్మును తప్పించుము"***

### దీని అర్థమేమి? (What does it means?)

శరీరమునకు ఆత్మకు ఆస్తికి ఘనతకు కలుగు కీడులన్నింటినుండి మనలను విడిపించి, తుదకు మన అవసాన కాలము వచ్చునప్పుడు మంచి మరణమును దయచేసి ఈ కష్టలోకమునుండి పరలోకములో దేవుడు మనలను తనయొద్దకు కృపతో చేర్చుకొనవలెనని ఈ మనవిలో మన పరలోకపు తండ్రిని వేడుకొనుచున్నాము.

## ప్రభువు ప్రార్ధన ముగింపు (The Doxology)

***"రాజ్యము, శక్తి, మహిమయు నిరంతరము నీవై యున్నవి. ఆమేన్."***

**దీని అర్ధమేమి? (What does it means?)**

మనమీలాగు ప్రార్థింపవలెనని ఆయనే మనకాజ్ఞాపించి మన ప్రార్ధన విని దయచేసెదనని వాగ్దానము చేసెను. గనుక ఈ మనవులు పరలోకమందున్న మన తండ్రికి అనుకూలముగా నున్నవనియు ఆయన విని అంగీకరించుననియు మనము నిశ్చయించుటకు "ఆమేన్" అనుచున్నాము. ఆమేన్ అను మాటకు నిజముగా అలాగు జరుగును అని అర్ధము.

